

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 14 మే 2024






## ఎన్టీయే కూటమికి రాష్ట్రంలో భారీ విజయం తథ్యం

* ఆంధ్రప్రదేశ్ ఓటర్లు మార్పు దిశగా స్పష్టమైన తీర్పునిచ్చారు
* దేశానికి మరోమారు శ్రీ మోదీ పాలన అవసరం
* వారణాసిలో విలేకరులతో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో ఎన్టీయే కూటమి విజయం సాధించడం తథ్యమని ఓటర్లు తీర్పు స్పష్టంగా ఇచ్చారు... భారీ మెజార్టీతో ఎన్టీయే కూటమి రాష్ట్రంలో గెలవబోతోందని, ఓటర్లు మార్పు దిశగా స్పష్టమైన తీర్పును ఇచ్చార'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించేలా పాలన రాబోతోందన్నారు. వారణాశి లోక్ సభ నియోజకవర్గానికి మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి శుభాకాంక్షలు తెలిపేందుకు, ఆయనకు మద్దతుగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు సతీసమేతంగా సోమవారం సాయంత్రం వారణాసి చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు విలేకరులతో మాట్లాడుతూ "ప్రధాని శ్రీ మోదీ గారిపై అపార గౌరవంతో ఆయన ముచ్చటగా మూడోసారి ప్రధాని కావాలనే సంకల్పంతో ఆయనకు మద్దతు తెలియజేసేందుకు వచ్చాను. శ్రీ మోదీ గారి పాలనలో దేశం అన్ని రంగాల్లోనూ దూసుకువెళ్తోంది. దేశ అభ్యున్నతికి ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా తోడుగా ఉంటారని భావిస్తున్నాను. రాష్ట్రంలోనూ ఎన్టీయే కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోగమనానికి తగిన విధంగా పని చేస్తుంది. ప్రజాపాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విజేతగా నిలుపుతాం" అన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 14 మే 2024







# తెనాలి ఎమ్మెల్యే ప్రవర్తన దురదృష్టకరం



* పోలింగ్ కేంద్రం వద్ద ఓటరుపై చెయ్యి చేసుకోవడాన్ని ఖండిస్తున్నాం
* ఎన్నికల వాతావరణాన్ని చెడగొట్టేందుకు చేసిన ప్రయత్నమిది
* ఓటమి ఖాయమని తెలిసి ఎమ్మెల్యే సహనం కోల్పోయారు
* తెనాలి సంఘటనపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి
* తెనాలి నియోజకవర్గంలో ఓటింగ్ సరళిని పరిశీలించిన అనంతరం జనసేన పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'ప్రజాస్వామ్యంలో ఓటరే దేవుడు. అలాంటి ఓటరుని గౌరవించుకోకపోతే ఎలా? పోలింగ్ బూత్ దగ్గర స్వయానా ఓ శాసన సభ్యుడు ఓటరుపై చెయ్యి చేసుకోవడం దారుణం. తెనాలిలో జరిగిన సంఘటన దురదృష్టకరం, బాధాకరం. ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరుని ముక్తకంఠంతో ఖండిస్తున్నామ'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. అధికారం ఉంది కదా అని, లా అండ్ ఆర్డర్ తమ చేతుల్లోనే ఉంది అనుకుంటే పొరపాటన్నారు. ఓటమి ఖాయమవడంతో సహనం కోల్పోయి, ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికల వాతావరణాన్ని చెడగొట్టేందుకు స్థానిక శాసన సభ్యుడు ఆ విధంగా ప్రవర్తించారు అన్నారు. ప్రజలు కచ్చితమైన తీర్పు ఇచ్చేశారనీ, నూటికి నూరు శాతం ప్రభుత్వం మారబోతోందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో తెనాలి అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. సోమవారం తెనాలి నియోకవర్గం పరిధిలో పోలింగ్ బూత్ ల వద్ద ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ముగిసిన తరవాత శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ.. "గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి, శాసన సభ్యులు, మంత్రుల ప్రవర్తన ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఉంది. ప్రశ్నించే వారు ఎవరూ ఉండకూడదన్న మూర్ఖపు ఆలోచనతో ప్రజాస్వామ్యంలో అతి పెద్ద పండుగ అయిన ఎన్నికల ప్రక్రియని పాడు చేసే ప్రయత్నం చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన అందించాల్సిన వ్యక్తులే ఇలా ప్రవర్తించడం సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశం. తెనాలిలో జరిగిన సంఘటన దురదృష్టకరం, బాధాకరం. ఓటు విలువను గ్రహించి ఓ సామాన్యుడు ఎంతో దూరం నుంచి ప్రయాణించి మరీ వచ్చి తన హక్కుని వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తే , శాసన సభ్యుడే నిస్సిగ్గుగా కులాల ప్రస్తావన తీసుకురావడం, దాడికి పాల్పడడం దారుణం. దిగిపోయే ముందు చేసిన అనవసర రాద్ధాంతం ఇది.

* ఎన్నికల ప్రచారంలోనూ వైసీపీ కవ్వింపు చర్యలకు పాల్పడింది

మా ఎన్నికల ప్రచారంలోనూ వైసీపీ శ్రేణులు కవ్వించే చర్యలకు పాల్పడ్డారు. ఎంత రెచ్చగొట్టినా జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులంతా సామరస్యపూర్వక వాతావరణంలో అధికారుల అనుమతులు తీసుకుని ముందుకు వెళ్లాం. తెనాలి 39, 40 వార్డుల పరిధిలో నాలుగు రోజుల ముందే అనుమతులు పొంది ఎన్నికల ప్రచారం చేసుకుంటుంటే ఉద్దేశపూర్వకంగా ఊరేగింపులు చేసి, అసాంఘిక చర్యలకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేశారు. ఓటరు శ్రీ సుధాకర్ పై చెయ్యి వేసిన వారిని పోలింగ్ బూత్ వద్దే ఉండడానికి పోలీసులు ఎందుకు అనుమతిచ్చారు? అసాంఘిక చర్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలిసీ పోలింగ్ బూత్ లోకి ఎందుకు అనుమతిచ్చారు. అధికారులకు ఎవరు అల్లర్లు సృష్టించేవారో తెలియదా? ఓటింగ్ సరళిని అడ్డుకోవడానికి చేసిన ప్రయత్నం ఇది. ప్రజలు ఆ ప్రయత్నాన్ని తిప్పికొడతారు. ఐదేళ్ల మీ ప్రవర్తనతో ప్రజలు విసుగెత్తిపోయారు. తెనాలిని గంజాయికి రాజధానిగా మార్చారు. ఇన్నాళ్లు అసాంఘిక కార్యకలాపాలను పెంచి పోషించిన వైసీపీ ప్రజా ప్రతినిధి చివరికి తన నైజం బయటపెట్టుకున్నారు. ఇలాంటి వ్యక్తులకు ప్రజలే సరైన తీర్పు చెబుతారు. తెనాలి ఘటనను కేంద్ర ఎన్నికల సంఘం కూడా తీవ్రంగా పరిగణించాలి. కచ్చితంగా చర్యలు తీసుకోవాలి" అన్నారు.

## మంగళగిరిలో ఓటు హక్కు వినియోగించుకున్న శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంగళగిరి నియోజకవర్గం పరిధిలో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఓటు ఉంది. సోమవారం ఉదయం 9 గంటలకు మంగళగిరిలోని శ్రీ లక్ష్మి నరసింహా కాలనీ, గిరిజన సహకార సంస్థలో ఏర్పాటు చేసిన బూత్ నంబర్ 197లో ఓటు వేశారు. అనంతరం పోలింగ్ కేంద్రం వెలుపల ఓటు హక్కు వినియోగించుకున్నట్టు సిరా గుర్తు ఉన్న వేలును చూపుతూ అభిమానులకు, కార్యకర్తలకు అభివాదం చేశారు. ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగాలని, ప్రతి ఒక్కరికీ ఓటు వేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. శ్రీమతి అనా కొణిదెల గారికి భారత దేశంలో ఎన్నికల ప్రక్రియ, ఓటింగ్ సరళిని చూపించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న డా. పసుపులేటి

శతఘ్ని న్యూస్: తిరుపతిలో 4వ వార్డ్ చింతలచినులోని ప్రాథమిక పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి క్యూ లైన్లో వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్న జనసేన పార్టీ రాష్ట్ర పి.ఏ.సి సభ్యులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్. ఓటు వినియోగించుకున్న తరువాత హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును తమ కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవడం పట్ల జనసేన జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరిప్రసాద్ మరియు ఆయన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసారు.



## శ్రీ పవన్ కళ్యాణ్ కి ప్రేమతో ఓటు వేశారు

* పిఠాపురం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
* టీడీపీ, బీజేపీ శ్రేణులు మమేకమైన తీరు మరువలేనిది
* శ్రీ పవన్ కళ్యాణ్ బాధ్యతను మరింతగా పెంచారు



శతఘ్ని న్యూస్: అభిమానంతో ఓటు వేయడం వేరు... ఇష్టంతో ఓటు వేయడం వేరు... పిఠాపురం నియోజక వర్గం ఓటర్లు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ప్రేమతో ఓటు వేశారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారి పేరు ప్రకటన వెలువడిన మరుక్షణం నుంచి నేటి వరకు అలుపెరగని పోరాట పటిమతో పని చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పని చేసిన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల శ్రమ వెలకట్టలేనిది. మరీ ముఖ్యంగా టీడీపీ, బీజేపీ శ్రేణులు జనసేన పార్టీ శ్రేణులతో మమేకమైన తీరు మరువలేనిది. పిఠాపురం ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో శ్రీ పవన్ కళ్యాణ్ గారి బాధ్యతను మరింతగా పెంచారు. సాధారణంగా ఒక నియోజకవర్గంలో అభ్యర్థి గెలుపు కోసం పని చేయడం అనేది కత్తి మీద సాము లాంటిది. అలాంటిది సాక్షాత్తు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజకవర్గంలో పోటీ చేయడంతో పిఠాపురం పార్టీ శ్రేణుల్లో ఒత్తిడి ఏర్పడిన సంగతి వాస్తవం. అయినప్పటికీ ఏ చిన్న ఇబ్బందీ లేకుండా ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడానికి దోహదపడిన ప్రతీ ఒక్కరి సేవలు ప్రశంసించదగినవి. మండల, గ్రామ, పట్టణ, వార్డు స్థాయిలో కమిటీలుగా ఏర్పడి శ్రీ పవన్ కళ్యాణ్ గారి అభ్యర్థిత్వాన్ని బలపరిచేందుకు శ్రమించిన ప్రతీ ఒక్కరి సేవలను గుర్తిస్తాం అని శ్రీ నాగబాబు స్పష్టం చేశారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 14 మే 2024




## ఓటు హక్కును వినియోగించుకున్న వినుత కోటా

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా సోమవారం రేణిగుంట పట్టణంలోని 170వ బూత్ నందు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉదయం నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 4 మండలాల్లో అన్ని బూతులను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.




## ఓటు హక్కు వినియోగించుకున్న చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం: సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా సోమవారం పోలవరం నియోజకవర్గం ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరీ హక్కు- ఓటు.... తప్పనిసరిగా ఓటు ను వినియోగించుకోవాలి. ఎటువంటి ప్రలోబలకు లొంగక్కుండా.. ఆలోచన చేసి, మనకు మంచి చేస్తారు, మన హక్కులు కాపాడే వ్యక్తిని ఎంచుకొని మంచి అవకాశం, తప్పకుండ మంచి ఉద్దేశం తో ముందు చూపుతో రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు అనే హక్కుని వినియోగించుకోవాలని తెలియజేసారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మదనపల్లె జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: మదనపల్లె నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా తో మదనపల్లె బీట్ కాలేజ్ ఉన్న పోలింగ్ స్టేషన్స్ మరియు జి.ఆర్.టి స్కూల్ ఇరిగేషన్ కార్యాలయంలో మరియు నెహ్రూ స్కూల్ పప్పిరెడ్డ పల్లెలో బూత్ చిప్పిలి కూకటిమాను గడ్డ రాజమాకూకల పల్లె చీగలబైల్ వివిద పోలింగ్ కేంద్రాలను అభ్యర్థి తో మరియు అక్కడ స్థానిక ఓటర్లు మరియు స్థానిక నాయకులతో ఉమ్మడి చిత్తూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం సందర్శించారు.

## ఎన్నికల సరళని పరిశీలించిన అంకె ఈశ్వరయ్య

శతఘ్ని న్యూస్: అనంతపురం పార్లమెంటు టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ తరపున చీఫ్ ఎలక్షన్ ఏజెంట్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య పార్లమెంట్ పరిధిలో సోమవారం జరిగిన ఎన్నికల సరళిని పరిశీలించారు. ముందుగా సింగనమల, అనంతపురం, రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎన్నికలు ఏ విధంగా జరుగుతున్నాయి అని ఈశ్వరయ్య క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఆయన వెంట రాయదుర్గం జనసేన ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త బాల్యం రాజేష్, నరసయ్య, రంజిత్, దావూద్ తదితరులున్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న అళహరి సుధాకర్

శతఘ్ని న్యూస్: కావలి టౌన్ లో జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి అళహరి సుధాకర్ సోమవారం తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతు నేను నా ఓటు వేసి కావలి నియోజకవర్గంలో అన్ని మండలాలు, టౌన్ లో ని పోలింగ్ బూత్ లు సందర్శించి సందర్భంగా అత్యధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఓటు ఉన్న ప్రతీ ఒక్కరికీ మీమీ ఓటు హక్కు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. వీరితో పాటు జనసేన నాయకులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ప్రతి ఒక్కరూ తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.. 5వ డివిజన్లోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న హైస్కూల్ లో కుటుంబ సమేతంగా ఓటు హక్కును రెడ్డి అప్పల నాయుడు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఏలూరు నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఏలూరు నియోజకవర్గంలోని 133వ బూథ్ లో ఏలూరు జనసేన పార్టీ ఇన్చార్జి అయిన నేను నా కుటుంబ సమేతంగా ఓటును ఉపయోగించుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే ఏలూరు నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఈరోజు సాయంత్రం 6 గంటల లోపు తమ తమ ఓటును వినియోగించవలసిందిగా కోరుతున్నాం. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుని, భారతదేశ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పటు అందించాలని మనకు ఎవరైతే మంచి చేస్తారో, ఎవరైతే పని చేస్తారో, మన భవిష్యత్తును మన తలరాతను మార్చుకునే విధంగా కోరుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రమీల ఓరుగంటి



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గం, మర్రిపాడు మండల కేంద్రంలో 24వ బూతు నందు మర్రిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ప్రమీల ఓరుగంటి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బాధ్యతతో తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని అమె పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును ఎవరూ మరువకూడదని హితవు పలికారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కనపర్తి మనోజ్ కుమార్



శతఘ్ని న్యూస్: కొండపి నియోజకవర్గం: పొన్నలూరు మండలం, చెరుకూరు గ్రామంలో సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా సోమవారం బూత్ నెంబర్ 56లో కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ ఓటు హక్కుని వినియోగించుకున్నారు.